చెప్పాడంటే... చేస్తాడంతే..

జగన్ విజన్‌కు అద్దంపట్టేలా మేనిఫెస్టో



జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ఆయన విజన్‌కు అద్దం పట్టేలా ఉంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతను ఇచ్చారు. మ్యానిఫెస్టో అంటే పవిత్ర గ్రంథంగా భావించే జగన్ మోహన్‌రెడ్డి దానిని అమలు చేయడంతో కూడా నిబద్ధతతో పనిచేస్తారని గత ఎన్నికల్లోనే నిరూపించుకున్నారు.

– పెండ్ర వీరన్న, ఏపీ ఎంటీసీ కార్పొరేషన్ చైర్మన్

దొంగ హామీలు జగన్ ఇవ్వరు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌నరెడ్డి కచ్చితమైన, విశ్వసనీయమైన మేనిఫెస్టోను ప్రజల ముందు పెట్టారు. అమలు సాధ్యం కాని దొంగ హామీలు ఏమీ ఇవక్కుండా మళ్లీ రెండు పేజీలతో మేనిఫెస్టో ఇచ్చారు. టీడీపీ అధినేత అమలు కాని సూపర్‌సిక్స్ లాంటి జిమ్మిక్కులతో హామీలు ఇస్తున్నారు. జగన్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేశారు. మళ్లీ ఇప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేస్తారు.

– కదలి పెద్దిరాజు, ప్లీడర్ గుమాస్తా



మొగల్తూరు-కొండావారి పాలెం రహదారి



ముత్యాలపల్లి-మోడి సీసీ రోడ్డు

నరసాపురంలో రహదారులకు మహర్దశ

- గ్రామాల్లో వేగంగా నిర్మాణాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మొగల్తూరు: నియోజకవర్గంలోని ప్రధాన రహదారులకు మహర్దశ పట్టింది. నరసాపురం, మొగల్తూరు మండలాల్లో సుమారు 95 కిలో మీటర్ల రహదారులను రూ.75 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రహదారుల పనులు ప్రారంభం కాగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. ప్రత్యేక నిధులు రూ.2 కోట్లతో చేపట్టిన లిఖితపూడి–మల్లవరం, పెదలంక రోడ్డు పనులు, రూ.1.70 కోట్లతో చేపట్టిన పసలదీవి–రామన్నపాలెం, లక్ష్మణేశ్వరం నుంచి పీఎం లంక రూ.20 కోట్లు, నరసాపురం టౌన్ నుంచి కరింశెట్టివారిమెరక వయా లక్ష్మణేశ్వరం, సారవ రూ.7 కోట్లు, బియ్యపుతిప్ప మోళ్ళపర్రు వయా వేములదీవి, పీఎంలంక రూ.4.30 కోట్లు, నరసాపురం పితానివారి మెరక వయా లక్ష్మణేశ్వరం, వైఎస్‌పాలెం, రామన్నపాలెం రూ.2.70 కోట్లతో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. ముత్యాలపల్లి, మోళ్ళపర్రు వయా మోడి, పేరుపాలెం రూ28 కోట్లతో చేపట్టిన పనుల్లో ముత్యాలపల్లి నుంచి మోడి వరకు సీసీ రోడ్డు పూర్తికాగా మోడి నుంచి పేరుపాలెం సెంటర్ వరకు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కొత్తోట, కోమటితిప్ప, దెయ్యాలతిప్ప, జిల్లేడు తిప్ప, నీటితిప్ప వయా వెంప, కాళీపట్నం, రూ.9 కోట్లతో చేపట్టిన పనుల్లో రెండు రోడ్లు పూర్తికాగా మిగిలిని రోడ్ల నిర్మాణ దశలో ఉన్నాయి. మెట్రేవు, అల్లం వారి మెరక నుంచి పేరుపాలెం బీచ్ వరకు రూ.8 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తుండగా, కాళీపట్నం పడమర నుంచి జగన్నాథపురం వయా పాతపాడు వరకు రహదారి నిర్మాణంతో పాటు రెండు వరుసల వంతెన నిర్మాణం కోసం మంజూరైన రూ.12 కోట్లతో చేపట్టిన పనుల్లో వంతెన పూర్తికాగా సీసీ రోడ్డు పనులు కాళీపట్నం పాతపాడు పనులుదాదాపుగా పూర్తి కావచ్చాయి. మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్ నుంచి బేతపూడి వరకు వయా వెంప రహదారికి మంజూరైన రూ.12.64 కోట్లతో చేపట్టిన పనుల్లో ఆక్రమణలు తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు.



నిర్మాణంలో ఉన్న కోమటితిప్ప - కొత్తోట రహదారి



నిర్మాణంలో ఉన్న కాళీపట్నం- పాతపాడు రహదారి



నిర్మాణం పూర్తయిన
మొగల్తూరు-రాజుగారితోట, పాలకమ్మచెరువు రోడ్డు



కేపీ పాలెం-మొగల్తూరు
వయా కొత్తకాయలతిప్ప రోడ్డు

వైఎస్సార్ సీపీలో చేరికలు

మొగల్తూరు: రాబోయే ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాలని నరసాపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు కోరారు. మండలంలోని పేరుపాలేనికి చెందిన జనసేన పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు కారుమంచి జీవరత్నం తన అనుచరులతో కలిసి శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జీవరత్నంతో పాటు ఉల్లంపర్తి తాతారావు, ఉల్లంపర్తి సుదీర్, నాగేశ్వరరావు, ఉల్లంపర్తి చంటి,మెట్టు సోమేశ్వరరావు, ఉల్లంపర్తి కుటుంబరావు, కారుమంచి రత్నకుమారి, తన్నీటి మణియమ్మ,సిర్రా వెంకటేశ్వరరావు మరో 20 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందే భుజంగరావు, కటికల సూర్యారావు, కర్రి ఏసుబాబు, ఉల్లంపర్తి బులినర్సు, ఉంగరాల పాణి, కవురు సాయి, పోతుల రమేష్, కొల్లాబత్తుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పేరుపాలెంలో పార్టీలో చేరిన వారికి
వైఎస్సార్ సీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ప్రసాదరాజు

వేలాంకణీ మాతను దర్శించుకున్న ప్రసాదరాజు

మొగల్తూరు: వేలాంకణీ మాతను నరసాపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు శనివారం దర్శించుకున్నారు. కేపీ పాలెం బీచ్‌లో ఉన్న వేలాంకణీ మాత ఆలయానికి చేరుకున్న ఆయనకు చర్చి ఫాదర్ తంబి కాంద్రు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీస్సులు అందించారు. ప్రసాదరాజు వెంట నాయకులు కర్రి ఏసుబాబు, కొల్లాబత్తుల రవికుమార్, పోతుల రమేష్, కోడెళ్ళి వెంకట్రావు, కారుమించి కృపాల్ తదితరులు ఉన్నారు.

మళ్లీ ఎమ్మెల్యేగా ముదునూరికి అవకాశం ఇవ్వాలి



9వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న
ముదునూరి సతీమణి శారదావాణి



పేరుపాలెంలో ఇంటింటి ప్రచారం
నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నరసాపురం: నరసాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా మళ్లీ ముదునూరి ప్రసాదరాజుకు అవకాశం కల్పించాలని ముదునూరి సతీమణి శారదావాణి ఓటర్లను అభ్యర్థించారు. నరసాపురం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భర్త ముదునూరి ప్రసాదరాజు గెలుపు కోరుతూ శారదావాణి శనివారం పట్టణంలోని 9వవార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి గత ఐదేళ్లలో నరసాపురంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. శారదావాణి ప్రచారానికి వార్డులో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. మహిళలు హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కౌన్సిలర్లు వైకేఎస్, కస్తూరి ఇందిరాదేవి, సోమరాజు దుర్గాభవానీ, ద్వారా భవానీ, కావలి రామసీత, నాయకులు కామన బుజ్జి, మల్లాడి బుజ్జి, శిరిగినీడి వెంకన్న, కస్తూరి సాయి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యండి

మొగల్తూరు: ఓటర్లు తమ అమూల్య మైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోడెళ్లి వెంకట్రావు ఓటర్లను కోరారు. మండలలోని పేరుపాలెం సౌత్ పంచాయతీలోని బీకెమెరక గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ ఐదు సంవత్సరాలలో చేకూరిన లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో నాయకులు కోండేటి సామ్యూల్ రాజ్, నాగవరం ప్రేమ్‌కుమార్, మదుబాబు తదితరులు పాల్గొన్నారు.


చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలి

నరసాపురం రూరల్: తాగునీటి వాడకం, పశువుల చెరువులను అన్నింటినీ పూర్తి స్థాయిలో నింపుకోవాలని నీటిపారుదల శాఖ డీఈ సీహెచ్‌వీవీఎస్ సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే పంట చేలకు పూర్తిస్థాయిలో నీరు అందించామన్నారు. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటున్నందున చెరువులన్నింటినీ పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన సూచించారు. తీరప్రాంత గ్రామాల్లోని భారీ తాగునీటి ప్రాజెక్టులైన లక్ష్మణేశ్వరం, తూర్పుతాళ్లు, మొగల్తూరు, రుస్తుంబాద తదితర ప్రాజెక్టులతో పాటు గ్రామాల్లోని తాగునీటి చెరువులను కూడా ఇప్పటికే నింపామని, ఇంకా ఎక్కడైనా పూర్తిస్థాయిలో నింపాల్సి ఉంటే వెంటనే నింపుకోవాలని ఆదేశించారు.

రెండు పూటలా మంచినీటి సరఫరా

నరసాపురం: వేసవి ముగిసే వరకూ పట్టణ వాసులకు రెండు పూటలా సమృద్ధిగా మంచినీటి సరఫరా చేయడానికి తగిన ఏర్పాట్లు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. మంచినీటి చెరువును పూర్తిస్థాయిలో నింపామన్నారు. కాలువలు కట్టేసే సమయానికి చెరువు నిండా నీరు నింపామని చెప్పారు. రెండు పూటలా కుళాయిల ద్వారా నీటి సరఫరా చేయడానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఎక్కడైనా పైప్ లైన్లు లీకేజీలు ఏర్పడినా కూడా వెంటనే మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

గల్ఫ్ బాధితులకు జగన్ అండ



జయరాజు

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో అన్ని వర్గాల వారి సంక్షేమం, అభ్యున్నతికి పాటుపడిందని నరసాపురం పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ గల్ఫ్ ప్రతినిది నేతల జయరాజు పేర్కొన్నారు. పొట్టకూటికోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటే గతంలో నేతలు సరిగా పట్టించుకునేవారు కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గల్ఫ్ బాధితుల సమస్యలు పరిష్కరించడంలో ముందున్నారని చెప్పారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో గల్ఫ్‌లో ఉన్న వారి కుటుంబాల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని వివరించారు. ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని, మళ్లీ ముఖ్యమంత్రిగా ఆయన గెలుపు ఖాయమన్నారు.

ఉపసంహరణలు నిల్

నరసాపురం: నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి శనివారం నామినేష‌ల ఉపసంహరణకు ఎవరూ ముందుకు రాలేదని నరసాపురం ఆర్డీవో ఎం.అత్యుత్ అంబరీష్ చెప్పారు. నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 12 మంది నామినేషన్స్ ఆమోదం పొందాయని వివరించారు.

30న నరసాపురం కౌన్సిల్ సమావేశం

నరసాపురం: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ చెప్పారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అజెండాలోని అంశాలు, వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. సభ్యులు విధిగా హాజరుకావాలని చెప్పారు.

నలుగురు వలంటీర్ల రాజీనామా

మొగల్తూరు: మొగల్తూరు రెండో సచివాలయ పరిధిలో నలుగురు వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ వి.బాబ్జిరాజు శనివారం తెలిపారు. వ్యక్తిగత నిఘాతో వేధిస్తున్నారనే కారణంతో రాజీనామాలు చేస్తున్నట్లు వలంటీర్లు పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి ఇప్పటి వరకు 53 మంది వలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఆయన చెప్పారు.

క్లుప్తంగా

చాంబర్స్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక చాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. శనివారం కళాశాలలో నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికలో 86 మంది అభ్యర్థులు పాల్గొనగా 32 మంది ఎంపికయ్యారు. వీరిలో చాంబర్స్ కళాశాలకు చెందిన 20 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఇతర అలవెన్స్‌లు కలిపి నెలకు రూ. 50 వేలు జీతం వస్తుందన్నారు. కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు, సెక్రటరీ కలిదిండి రామరాజు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేద్దాం



పాలకొల్లు అడబాల గార్డెన్స్‌లో బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), చిత్రంలో మేకా శేషుబాబు, గుణ్ణం నాగబాబు, మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ, తదితరులు

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బూత్ కమిటీ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో కలిసి విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేద్దామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థినైన తనను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం జగన్‌కి బహుమతిగా ఇవ్వాలని ఆయన కోరారు. పాలకొల్లు నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యుల సమన్వయం సమావేశం శనివారం అడబాల గార్డెన్స్‌లో పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గోపి మాట్లాడుతూ ప్రతి బూత్ కమిటీ సభ్యుడు బాధ్యతగా పనిచేయాలని కోరారు. టీటీడీ దేవస్థానం పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు మాట్లాడుతూ గుడాల గోపి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ప్రతిపక్ష పార్టీ నేతల వెన్నులో వణుకు పుట్టించారన్నారు. మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు ఓటరు జాబితాలను నిశితంగా పరిశీలించాలని కోరారు. వైఎస్సార్ సీపీ చింతలపూడి పరిశీలకుడు గుణ్ణం నాగబాబు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమన్వయంతో, ఐక్యంగా పనిచేసి ప్రతి పక్షాల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎల్ఈడీ స్క్రీన్‌పై సీఎం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోను బూత్ కమిటీ సభ్యులు తిలకించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకుడు పాతపాటి శ్రీనివాసరాజు, జెడ్పీటీసీలు నడనప గోవిందరాజుల నాయుడు, గుంటూరు పెద్దిరాజు, నడపన చినసత్యనారాయణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, అడబాల వెంకటరమణ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, మండల పార్టీ గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, పార్టీ నాయకులు ఖండవల్లి వాసు, పెదపాటి పెద్దిరాజు, బొడ్డేటి సూర్యనారాయణ, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, ఉచ్చుల స్టాలిన్, మద్దా చంద్రకళ, యన్నాబత్తుల నాగేశ్వరరావు, గుమ్మాపు పెద్దిరాజు, గుమ్మాపు సూర్యవరప్రసాద్, ఓదూరి భాస్కరరావు, రెడ్డిమాసు నాగేంద్ర, పితాని చిన్న, గుబ్బల సత్యనారాయణ పాల్గొన్నారు.

మహిళలకు అధిక ప్రాధాన్యత

పెనుగొండ: సంక్షేమ లబ్ధి మహిళలకు అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ప్రాధాన్యతనిస్తున్నారని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు అన్నారు. శనివారం పెనుగొండలోని రాజుగూడెం, దక్షిణ పేటల్లో నర్సాపురం పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఆచంట అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులకు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. పెనుగొండలో ప్రభుత్వం సంక్షేమంతో పాటు, అభివృద్ధిని శ్రీరంగనాథరాజు అందించారన్నారు. అధికారం చేపట్టగానే ఎన్నో ఏళ్లగా నిర్లక్ష్యానికి గురైన కోడి పందేల దిబ్బ, నగరేశ్వర స్వామి కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. రాబోయే రోజుల్లో మరింతగా అండగా ఉండడానికి వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు,జడ్పీటీసీ పోడూరి గోవర్ధన రామయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, బాలం సత్తిరాజు, పలివెల శ్రీను, ఎంపీటీసీ తాడిసుబ్బిరెడ్డి, పార్టీ నాయకులు రాపాక చిట్టిబాబు, చెవ్వేటి రాజు, తానేటి రాంబాబు, సిద్ధిరెడ్డి స్వాతి రామకృష్ణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



యలమంచిలి: చించినాడలో ప్రచారం చేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు



పెనుమంట్ర: సత్యవరంలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

యలమంచిలి: ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగేందుకు ప్రజలంతా తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. చించినాడలో శనివారం ఆయన తన భార్య మంగతయారు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఐదేళ్లుగా జగనన్న చేసిన మంచిని వివరించి ఓట్లు అభ్యర్థించారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దని కోరారు. పాలకొల్లు ఎమ్మెల్యేగా తనను, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని కోరారు. సర్పంచ్ దంగేటి రాజమణి, ఎంపీటీసీ నల్లి సంధ్యారాణి, ఉప సర్పంచ్ రుద్రరాజు బలరామకృష్ణంరాజు (చిన్న), జిల్లా ప్రధాన కార్యదర్శి విప్పర్తి ప్రశాంతి నాయకులు వినుకొండ రవి, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, వల్లభు సాయి వెంకట నరసింహారావు, ఉచ్చుల స్టాలిన్, ముదునూరి లక్ష్మీపతిరాజు, విప్పర్తి నవీన్, ముదునూరి రంగరాజు, నల్లి నరేష్, జవదాల సువర్ణరాజు, గుర్రాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి మోసపోవద్దు

పెనుమంట్ర: టీడీపీ నాయకుల మాయమాటలు చంద్రబాబు అమలు చేయలేని హామీలు నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆయన పెనుమంట్ర మండలంలోని సత్యవరం గ్రామంలో ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. ముందుగా సత్యవరం గ్రామం వెళ్లిన శ్రీ రంగనాథరాజురాజుకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కులమత రాజకీయాలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు లంచాలు దళారీలతో పని లేకుండా వలంటీర్ల ద్వారా అందించామన్నారు. పొరపాటున టీడీపీకి ఓటు వేస్తే మన ప్రభుత్వంలో జగనన్న ప్రవేశపెట్టిన పథకాలన్నీ రద్దు చేస్తాడని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిని, ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి, పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరు పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గూడూరు దేవేంద్రుడు, ఎంపీటీసీ సభ్యుడు గడ్డం ఈశ్వరుడు, వీరవల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన, టీడీపీ నాయకులు



మేడపాడులో వైఎస్సార్ సీపీ చేరిన వారికి పార్టీ జెండా కప్పి ఆహ్వానిస్తున్న నాయకులు

యలమంచిలి: మేడపాడులో తెలుగుదేశం, జనసేన పార్టీకి చెందిన నాయకులు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రాల వెంకట్రావు, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ వైఎస్సార్‌సీపీ జెండాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అన్నారు. ఆయన అమలు చేసిన పథకాలే నేడు ఇతర పార్టీల వారిని, తటస్థులను పార్టీలోనికి వచ్చేలా చేస్తున్నాయన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారంతా పాలకొల్లు ఎమ్మెల్యేగా గుడాల శ్రీహరి గోపాలరావు, నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాల విజయానికి కృషి చేయాలని వెంకట్రావు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, వర్ధనపు వెంకటేశ్వరరావు (చిన్న), డేగల వెంకటేశ్వరరావు, బాలం రాంబాబు, కుక్కల అంజనేయులు, కుక్కల సూరయ్య, కుక్కల సుబ్బారావు, కుక్కల సూరిబాబు, కుక్కల బాలచంద్రన్, పెచ్చెట్టి సత్యనారాయణ, ఉండ్రాజవరపు అంజనేయులు, కత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు.

విజయోత్సవంలా నామినేషన్ ర్యాలీ


ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన గుడాల గోపి



సమావేశంలో మాట్లాడుతున్న గుడాల గోపి, నాగబాబు, తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజకవర్గం నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయోత్సవ ర్యాలీగా చూపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. శనివారం పట్టణంలోని అడబాల గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బూత్ కమిటీల సమావేశం అనంతరం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించే సంక్షేమం, అభివృద్ధి వల్లే నియోజకవర్గంలో తనకు ఇంత ఆదరాభిమానాలు కలిగాయన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలతో పాటు తాగునీరందించడంలో, గ్రామాల్లో రోడ్లు, వంతెనలు, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేశామన్నారు. తన నామినేషన్‌కు వచ్చిన జనాభాను చూసిన స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఓటమి భయంతో నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు పాలకొల్లు గెలుపును కానుకగా ఇవ్వాలన్నారు. గుణ్ణం నాగబాబు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకులు ఎంతసేపూ జగన్‌ను విమర్శించడం తప్ప వారు ప్రజలకు ఏమిచేస్తారో చెప్పడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. యడ్ల తాతాజీ మాట్లాడుతూ ఎంతసేపూ నిమ్మల నాన్ లోకల్ అంశాన్ని లేవనెత్తుతూ అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

పారదర్శకంగా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో



ఉచ్చుల స్టాలిన్

యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 2024 ఎన్నికల మేనిఫెస్టో పారదర్శకంగా ఉందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ జేసీఎస్ కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్ కొనియాడారు. అమలు చేయగల హామీలనే ఇచ్చి జగనన్న తన విశ్వాసనీయతను నిరూపించుకున్నారన్నారు. ప్రతిపక్ష కూటమి నాయకులు అమలు సాధ్యంకాని హామీలు ప్రకటించి మోసపూరితంగా అధికారం చేజిక్కించుకోవాలని గుంటకాడి నక్కల్లా కాచుకుని ఉన్నా, వెరవకుండా తాను ఏం చేయగలనో చెప్పిన జగనన్న మనోధైర్యం ముందు ప్రతిపక్షాలన్నీ మోకరిల్లాలన్నారు. ప్రజలు కూడా చంద్రబాబు మోసపూరిత హామీలకు మోసపోకుండా ఇచ్చిన మాట ప్రకారం హామీలను కచ్చితంగా అమలు చేసే జగనన్నకు బాసటగా నిలవాలని కోరారు.

వైఎస్సార్ సీపీలో చేరికలు



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఆచంట మండలంలోని తూర్పుపాలెం శ్రీరంగనాథరాజు క్యాంపు కార్యాలయంలో ఆచంటకు చెందిన నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు వైఎస్సార్ సీపీలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సమక్షంలో శనివారం చేరారు. పార్టీలో చేరిన వారిలో మల్లువలస పెద్ద శ్రీనివాసులు, మల్లువలస వెంకటరమణ, మల్లువలస లోవకుమారి, మల్లువలస సీతారామ్, చిక్కాల ధర్మరాజు, కాంపాటి వెంకటేశ్వరరావు, కాంపటి ఉమామహేశ్వరరావు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, కోట వెంకటేశ్వరరావు, కుక్కల కిరణ్ కుమార్, వేమన అప్పారావులు పాల్గొన్నారు.